వైసీపీలో మరో వర్గం దూరం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేటలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి వైసీపీలో ఒక వర్గం దూరంగా ఉంది. వైసీపీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇక్కడ జరిగిన కార్యక్రమానికి హాజరై దూరంగా ఉన్నారు. సమావేశ ప్రాంగణంలోకి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రాగానే ఆయన్ను చుట్టు ముట్టి ప్రశ్నలతో నిలదీశారు. నాయకులను స్టేజీ మీదకు ఆహ్వానించినా రాలేదు. సమావేశానికి హాజరైన వారు మధ్యలోనే వెళ్తున్న సందర్భంలో, కరెంటు పోయిన సందర్భంలో దూరంగా ఉన్న కార్యకర్తలు హేళనగా కేకలు వేశారు. సమావేశం జరుగుతుండగానే నాయకులు అక్కడ నుండి వెళ్లిపోయారు. వీరిని ఉద్దేశించి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ నాయకుల్లో అత్యాసలు ఉండి మాట్లాడుతున్నారని, వారంతా వైసీపీలో ఉన్న మన వాళ్లేనని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, మైలపల్లి అశోక చక్రవర్తి, ధనిశెట్టి బుజ్జి, వల్లా ప్రసాద్, తోట జమీలు తదితరులు పాల్గొన్నారు.

జీఐఎస్ విద్యుత్ సబ్ స్టేషన్‌తో జిల్లా అభివృద్ధి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఏపీ ఎస్ఈజెడ్‌లో జీఐఎస్ విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటుతో జిల్లాలో అన్ని రంగాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అచ్యుతాపురం ఎస్సీ జడ్‌లో ఏపీ ట్రాన్స్ కో వారు రూ.875.42 కోట్లతో నిర్మించే 400/220 కె.వి. గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ ఉపకేంద్రానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కేంద్రం ఏర్పాటు వలన అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి, పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ, ఎలమంచిలి ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు (కన్నబాబు), ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఏపీ ఈపీడీసీఎల్ డైరెక్టర్ రమేష్ ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ నారాయణమూర్తి, మాజీ డీసీసీబీ చైర్మన్ యు.సుకుమార వర్మ పాల్గొన్నారు.

భారతీయ భాషలలో నా ఆలోచనలు

విశాలాంధ్ర - భీమిలి: భారతీయ భాషల మాధుర్యాన్ని అందరూ రుచి చూడాలని, ఇతర భాషలపై మక్కువ పెంచుకోవాలని డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి అన్నారు. ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శి, సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు అయిన తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి సంస్మరణార్థం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "భారతీయ భాష ఉత్సవాలలో" భాగంగా జిల్లా విద్యా శిక్షణ సంస్థలో మంగళవారం "భారతీయ భాషలలో నా ఆలోచనలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతీయ కవులను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి గౌరవిస్తుందని అందుచేత వివిధ భాషల్లో గల కవుల గురించి తెలుసుకోవడంతో పాటు వారి రచనలను ఆస్వాదించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆలోచనలను ఒక్కో వాక్యంలో తెలుగుతో పాటు వివిధ భారతీయ భాషలైన తమిళ్, కన్నడ, పంజాబీ, గుజరాతీ, మళయాలం, మరాఠీ, హిందీ తదితర భాషలలో వ్యక్తపరుస్తూ మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.మహాలక్ష్మి, సీఏ సోమయాజులు, జె. మాధవి, సారిపల్లి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

మా మీడియా సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - కొమ్మాది: జర్నలిస్టులు తమ వార్తలను పత్రికా కార్యాలయాలకు సులువుగా పంపించుకునేందుకు వీలుగా మా మీడియా హబ్ ప్రారంభమైంది. మధురవాడ పరిసర ప్రాంతాల్లోని జర్నలిస్టులు ఈ హబ్ సేవలను ఉచితంగా వినియోగించుకోవచ్చు. జీవీఎంసీ జోన్ 2 పరిధిలోని ఏడో వార్డులో గల స్వతంత్రనగర్ లో సీనియర్ జర్నలిస్ట్ బంగారు అశోక్ కుమార్ ఈ హబ్ ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం

శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం ఉదయం మా మీడియా హబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ మధురవాడ జోన్ లో మా మీడియా హబ్ ఏర్పాటు చేయడం శుభ సూచికం అని అన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్ట్ బంగారు అశోక్ కుమార్ ఆయన సతీమణి ఝూన్సీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎంపాలెం సీఐ రామకృష్ణ ,సీనియర్ జర్నలిస్టులు ఆర్.రామచంద్రరావు, ఎస్. నాగేశ్వరరావు, కృష్ణారావు ,పి విజయ్ కుమార్, సాంబశివరావు, ఆనంద్,రామునాయుడు, మానం శ్రీను, శ్రీనివాస్, పసుపులేటి సురేష్, ఏడో వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, ఏడో వార్డు వైసీపీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, ఐదవ వార్డు వైసీపీ అధ్యక్షులు పోతిన హనుమంతురావు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో కల్లుగీత కార్మికుల జీవితాలు నాశనం

విశాలాంధ్ర - కే.కోటపాడు: కల్లుగీత కార్మికుల వృత్తిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని ఏపీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర దేవుడు ఆరోపించారు. మంగళవారం కే.కోటపాడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేను ఉన్నాను నేను విన్నాను అంటూ మా ప్రభుత్వం వస్తే కళ్ళుగీత కార్మికుల జీవితాలు మారుస్తాం వారికి అండగా ఉంటాం అని ముఖ్యమంత్రి నాడు పాదయాత్ర సందర్భంగా తీపి కబుర్లు చెప్పారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత గీత కార్మికులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. తాటి ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పి కల్లుకు మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రియల్ ఎస్టేట్ దారులు తాటి, ఈత చెట్లను నరక కుండా రక్షణ కల్పించాలని, గ్రామ పంచాయతీలో ఉన్న చెరువులు కాలువ గట్ల వెంట ఉన్న తాటి ఈత చెట్లను జీవో ప్రకారం గీత కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో గీత సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

పీఎల్‌జీఏ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - జి.మాడుగుల: డిసెంబర్ రెండో తేదీ నుండి ఎనిమిది వరకు నిర్వహించనున్న పీఎల్‌జీఏ 23వ వార్షికోత్సవాలు విజయవంతం చేయాలని మావోయిస్టు పార్టీ ఏవోబి స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మీడియాకి ఒక లేఖను విడుదల చేశారు. సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాల పీడన, దోపిడీ నుండి మన దేశాన్ని విముక్తి చేసే లక్ష్యంతో డిసెంబర్ 2, 2000 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడిందన్నారు. పీఎల్‌జీఏ ఏర్పాటు చేసి 23 సంవత్సరాలు పూర్తయిందన్నారు.

వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం: మండల వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను జన్మదిన వేడుకలు భీమిలి నియోజకవర్గం వైసీపీ యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని నాయకులు, యువకులు శ్రీనుకి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరాడ ముసలి నాయుడు, చందక అప్పలస్వామి, ఇల్లాపు వెంకట జగన్, ఇల్లిపిల్లి నరసింగరావు, కిరణ్, వర్షం వెంకట్, రౌతు శ్రీను, రౌతు చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు నాగదుర్గ

విశాలాంధ్ర - యస్.రాయవరం: జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు కె.శ్రీను తెలిపారు. ఇటీవల ఉమ్మడి విశాఖ జిల్లా భీమునిపట్నంలోని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్ - 14 విభాగంలో పోటీలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన తూము వెంకట నాగ దుర్గ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వెల్లడించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.ఎస్. సత్యనారా యణ ఉపాధ్యా యులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.40 కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి హుండీ మంగళవారం లెక్కించగా 42 రోజులకు రూ. 2,40,34,556 /-లు, సగటు ఆదాయం 1 రోజుకు రూ.5,72,251/-లు హుండీ ఆదాయం లభించింది. కానుకల రూపములో బంగారం: 000-148. 500-.గ్రాములు, వెండి: 017-500 గ్రాములు, భక్తులు హుండీలో ముడుపులు, మొక్కుబడులు కానుకలుగా సమర్పించి నట్లు ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. విశాఖ జిల్లా దేవాదాయ శాఖ గ్రూప్ టెంపుల్స్ ఈవో, ఇన్స్పెక్టర్, ఆలయ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

సరిహద్దుల వివాదంపై సర్వే

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండలం గరుగుబిల్లి పంచాయతీ సింగవరం రెవెన్యూ పరిధిలో పూతికవలస సింగవరం గ్రామాల గిరిజనులు సాగులో ఉన్న భూముల రెవెన్యూ, ఫారెస్ట్ అధికారుల సరిహద్దు

రికార్డుల వివాదంపై జిల్లా రెవెన్యూ సర్వేయర్ వి.మోహన్‌రావు, అనంతగిరి తహశీల్దార్ రాంబాయి, ఫారెస్ట్ రేంజ్ అధికారి దుర్గాప్రసాద్, అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహించారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తవ్విటినాయుడు, మాజీ సర్పంచ్ బి.సింహాచలం, మండల సర్వేయర్ తేజేశ్వరరావు, వి.ఆర్.ఓ. కోటేశ్వరరావు, గిరిజన సంఘం నాయకుడు ఎన్.సురేష్ ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

ఏయూ రిజిస్ట్రార్‌తో సమాచార కమిషనర్ భేటీ



విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర సమాచార కమిషనర్ పి.శామ్యూల్ జొనాథన్ సందర్శించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూ నాక్ గ్రేడింగ్‌లో 3.74 స్కోర్ సాధించడం పట్ల ఏయూ పూర్వ విద్యార్థిగా పి.శామ్యూల్ జొనథన్ అమితమైన సంతోషం వ్యక్తం చేశారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. దేశంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూ నిలవడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా సమాచార కమిషనర్ శామ్యూల్ జొనాథనికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పుష్పగుచ్ఛం అందించారు.

పలు గ్రామాల్లో గడప-గడపకూ మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: ముంచంగిపుట్టు మండలంలో గల వనుగుమ్మ పంచాయతీ వనుగుమ్మ అస్రాడ, వనస గ్రామాల్లో అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రలు మంగళవారం 557 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమన్నారు. ప్రజలు త్రాగునీరు, రహదారి వంటి సమస్యలు వీరి దృష్టికి తీసుకురావడంతో వాటిని మంజూరు చేసేందుకు చర్యలు చేపడతామని వారు

తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సీతమ్మ, ఎంపీడీవో కె.కిరణ్ కుమార్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, ఎంపీపీ 2 భాగ్యవతి, సర్పంచ్ మిల్కీ, వైసిపి మండల అధ్యక్షులు మల్లికార్జునరావు, సర్పంచ్ పొరం అధ్యక్షులు రమేష్ జేఏసీ కన్వీనర్ కొండలరావు, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, వైసిపి నాయకులు మచ్చలింగం, రామ్మూర్తి, తిరుపతి, సన్యాసిరావు, పిత్బాస్, దేవా, రాంప్రసాద్, సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గాజువాక బ్రాంచి వీసీబీలో అత్యుత్తమ సేవలు

డైరెక్టర్ ఏజే స్టాలిన్

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ గాజువాక బ్రాంచ్ వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తుందని బ్యాంకు డైరెక్టర్, జీవీఎంసీ కార్పొరేటర్ ఏజే స్టాలిన్ అన్నారు. మంగళవారం సాయంత్రం గాజువాక కోపరేటివ్ బ్యాంకులో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ంలో ఉన్న 50 బ్రాంచిల్లో 7 వేల కోట్లు టర్నోవర్ చేస్తే ఒక్క గాజువాక బ్రాంచిలోనే 614 కోట్లు రూపాయలు టర్నోవర్ చేసిందన్నారు. బ్యాంకులో షేర్లు పొందిన డిపాజిట్‌దారులకు 2 లక్షలు రూపాయల ఋణ సదుపాయం 4 సంవత్సరాలు వ్యవధితో తక్కువ వడ్డీకి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్ జనార్ధన రావు, జోనల్ మేనేజర్ పిఎస్ ప్రకాష్, బ్రాంచి మేనేజర్ కె.శ్రీనివాస్, కమిటీ సభ్యులు యేల్లేటి శ్రీనివాసరావు, కసిరెడ్డి సత్య నారాయణ, ఎంఎస్ అప్పారావు, జీలకర్ర కొండల రావు, వీరభద్రరావు, ఎ.జయలక్ష్మి, శ్రీలక్ష్మి, ఎస్.నూకరత్నం, బి.సత్యనందం తదితరులు పాల్గొన్నారు.

ఆగిన పెట్రోల్ బంకు ప్రతిపాదన

ఎమ్మెల్యే ముత్తంశెట్టి తీపికబురు

విశాలాంధ్ర - మధురవాడ: మధురవాడ పీఏసీఎస్ భవన సముదాయం కూల్చివేసి పెట్రోల్ బంక్ పెట్టాలన్న సహకార శాఖ అధికారులు నిర్ణయం పట్ల సంఘం సభ్యులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని అందుకే అధికారులను పిలిచి గట్టిగా మందలించి, ఆలోచన విరమించుకోవాలని గట్టిగా చెప్పానని ఆ ప్రతిపాదన ఆగిపోయిందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యేని వారి ఇంటివద్ద కలిసి సత్కరించి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులుగా ఆయన తమ సంఘం పట్ల చూపించిన చొరవకు ధన్యవాదములు తెలిపారు. దానిపై స్పందించిన ఆయన ప్రజలకు, సంస్థలకు నష్టం వాటిల్లే నిర్ణయాలు పట్ల నేను పూర్తిగా ప్రజల పక్షాన నిలబడతానని తెలిపారు. సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, వైసీపీ నాయకులు, పి.కృష్ణమూర్తి పాత్రుడు, పి.హనుమంతురావు, కుడితి రామారావు, వి.సన్యాసిరావు, జగపిల్లి అప్పలరాజు, పి.మూర్తి బాబు, టీడీపీ నాయకులు పి.ఎల్లం నాయుడు, పి.నరసింగరావు, పి.ప్రసాద్, ఎన్.ప్రకాష్, పి.ఉమా, బి.పైడిరాజు, సిపిఎం నాయకుడు ఎస్.పైడితల్లి వున్నారు.

రక్త హీనతపై ప్రత్యేక దృష్టిసారించండి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: పిల్లలలో రక్త హీనతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లాలోని ఎంపీడీఓలు, సీడీపీఓలు, ఎంఈఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల 39 వేలమంది పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించగా 25 వేల పైగా రక్త హీనతతో బాధపడుతున్నారని, అందులో 538 మంది అధిక రక్త హీనతతో బాధపడుతున్నందున వారిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు. జిల్లా కేంద్రం నుండి పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎన్.సూర్యలక్ష్మి, డి.ఎం.హెచ్.ఓ డా. జమాల్ బాష, జిల్లా టిబి నివారణాధికారి డా.విశ్వేశ్వర నాయుడు, రంపచోడవరం, చింతూరు నుండి ఆయా ఐటీడీఏల ప్రాజెక్ట్ అధికారులు సూరజ్ గనోరే, చైతన్య, మండలాల నుండి ఎంపీడీఓలు, ఏటీడబ్ల్యూఓలు, సీడీపీఓలు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్రల కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అనకాపల్లి జిల్లా ఎన్నికలు అనకాపల్లి సీపీఐ కార్యాలయంలో జి.కనకం అధ్యక్షతన జరిగాయి. జిల్లా గౌరవాధ్యక్షునిగా వై.ఎన్. భద్రం, అధ్యక్షునిగా గురు కనకం, ఉపాధ్యక్షులుగా అలుసూరి మూర్తి, కార్యదర్శిగా బిరుదుల గన్నేశ్వర రావు, సహాయ కార్యదర్శిగా గెద్దాలు సోది నాయుడు, కోశాధికారులుగా బోలం కరుణ, ద్వారపూడి శివ శంకర్, కమిటీ సభ్యులుగా ఐతిరెడ్డి రమణి, మేరీ రహమద్బి, అయ్యప్ప రెడ్డి బాబయమ్మ, బావారపు దుర్గాప్రసాద్ తదితరులు ఎన్నికయ్యారు.

ఎన్నికలు పర్యవేక్షకులుగా రాష్ట్ర యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్ గోవింద్, ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై.ఎన్. భద్రం వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేలా కృషి చేయడంతోపాటు ఆరోగ్య మిత్రలు తమ విధుల్లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

విశాలాంధ్ర - పరవాడ: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో మరోసారి జగనే సీఎం కావాలని ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి అన్నారు. మంగళవారం రాత్రి కన్నూరులో నిర్వహించిన వై ఏపి నీడ్ జగన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సీఎం జగన్ పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గత నాలుగున్నరేళ్ళలో ఈ పంచాయతీ పరిధిలో సుమారు రూ.14.16కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అయిందన్నారు. అంతకు ముందు సచివాలయంలో సంక్షేమ పథకాల ద్వారా సమకూర్చిన లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిస్ ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపిటిసి గొల్లవిల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొగరాని పొయ్యిలు పంపిణీ

విశాలాంధ్ర - చింతపల్లి: ఆగ్రో ఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ క్రాఫ్ జోన్ పేరిట గిరిజనులకు పొగరాని వంట పొయ్యిలు పంపిణీ చేసినట్టు బెన్నవరం వైసీపీ నాయకుడు, సచివాలయ కన్వీనర్ బచ్చుల బొజ్జన్న దొర అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రైవేట్ లిమిటెడ్ క్రాఫ్ జోన్ పేరిట గిరి మహిళల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఈ పొయ్యిలు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గృహ సారధి పాంగి, సత్తిబాబు, రాజకుమార్, గృహిణులు పాల్గొన్నారు.

పాండ్రంగిలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో జరిగిన పలు కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సుమారు 165 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభించారు. పంచాయతీలో కురపల్లి, బర్లపేట, సామయ్య వలస, మునివాని పాలెం, పాండ్రంగి గ్రామాలలో ఇంటింటికి తాగునీరు అందుబాటులోకి వస్తుందని ఆయన అన్నారు. అనంతరం పాండ్రంగి, కురపల్లి, బర్లపేట గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరై ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. పాండ్రంగి బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. పాండ్రంగి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ పార్కు ఏర్పాటు చేయాలని స్థానికులు అడిగారు. పారిశుధ్యం, వీధి లైట్ల సమస్య, మంచినీటి కొళాయి సౌకర్యం లేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు, వైసిపి మండలాధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, స్థానిక పీఏసీఎస్ చైర్మన్ అమజూరి అప్పారావు, నాయకులు పిన్నింటి రమణ, పల్లి మహేష్, కృష్ణ, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు నివాళులు

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం గ్రామ మండలి కార్యాలయం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో సీనియర్ కామ్రేడ్ నూనెల సూరిబాబు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పశ్చిమ నియోజకవర్గం సీపీఐ సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గానీ జగన్మోహన్ రెడ్డి గానీ బహుజనులు, దళితుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జ్యోతి రావు పూలే దళితులు, బహుజనుల కోసం చేసిన సేవలు అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు గండి అప్పారావు, వై.కనకే శ్వరరావు, అప్పలరాజు, రమేష్, రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు గుడాల జయ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లాలో స్వశక్తి కరుణా సమావేశంలో పురందేశ్వరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభిమాని అయిన రుత్తల బంగారయ్య, కొల్లి దుర్గాప్రసాద్, నెల్లూరి అప్పలనర్సలు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నెల్లూరు సాంబశివ, మండల నాయకులు గంటా బాబ్జి, అల్లూరి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు అరిమెల రాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రావు, అనకాపల్లి జిల్లా నాయకులు సతీష్, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు వెలగ జగన్నాథం, అసెంబ్లీ ఇన్చార్జ్ తమరాన ఎర్నాయుడు, కళ్ళ రమణ యాదవ్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కశింకోట: మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలలో భాగంగా నాలుగవ రోజు గంటా యువసేన ఆధ్వర్యంలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణామూర్తి, మాజీ ఎంపీపీలు వేగి గోపికృష్ణ, పెంటకోట రాము సుబ్బలక్ష్మి చేతుల మీదుగా కశింకోట శ్రీ సత్యసాయి సేవా కేంద్రంలో పేదలకు 120 మందికి అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ వైస్ ప్రెసిడెంట్ కలగా సోమేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు సిదిరెడ్డి సూర్యనారాయణ, అచ్చెర్ల, కశింకోట టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో నాణ్యతా ప్రమాణాల లోపం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండల కేంద్రంలోని నిర్మాణం చేపడుతున్న రైతు భరోసా కేంద్రాల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తున్నాయని పోతంగి పంచాయతీ

ఎంపీటీసీ సభ్యురాలు ఎం.గీత తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన వ్యవసాయ రైతులకు అన్ని విధాలుగా తోడ్పాటునిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్.బి.కె భవనాల నిర్మాణ ప్రక్రియ చేపడుతున్నారన్నారు. అయితే నిర్మాణదారులు నాసిరకంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆమె ఆరోపించారు. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కాంట్రాక్టర్లు నాసిరకంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆమె ఆరోపించారు.

87వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ సింహాచలంలు శంకుస్థాపన చేశారు. లక్ష్మీపురంలో 35 లక్షలతో సామాజిక భవనం, 9.78 లక్షలతో వడ్లపూడి నుంచి కణితి మెయిన్ రోడ్డు బీటీ రోడ్డు మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కోమటి శ్రీనివాస్, బొడ్డ గోవిందా, వైసీపీ జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

S.A. No. 114 / 2023

Between :
Tiriveedhi Kishore Kumar,S/o Tiriveedhi Raghavaiah,Permanent resident of Door No.7-11-105,Kakumanuvarithota,Donka Road,Guntur Town, Guntur Dt., Andhra Pradesh; Presently R/o.Po.Box 784,PC 131,Muscat International Centre,Office No.505, Next to Sheraton Hotel, Ruwi, Sultanate of Oman. ...Applicant

And

1.The Authorized Officer , LIC Housing Finance Limited.,Having Regional Office at-201, 2nd Floor,Krishe Safire,South Block,Survey No.88,Madhapur, Hitech City Road, Hyderabad and 11 Others ... Respondents

SUBSTITUTED SERIVECE OF SUMMONS TO THE RESPNDENTS R-5, R-6, R-8 AND R-12 BY WAY OF PAPER PUBLICATION

R-5: Yammanuru Venkata Sreenath Reddy (Land Owners/Guarantor/ Depositor), S/o.Venkata Subba Reddy, R/o.Door No.10-216/2, Plot No.81, Visalakshi Nagar, Kailasagiri, Vishakhapatanam, Andhra Pradesh-500043.

R-6: Yammanuru Venkata Deepa (Land Owners/ Guarantor/Depositor) W/o.Yammanuru Venkata Sreenath Reddy, R/o Door No.10-216/2, Plot No.81, Visalakshi Nagar,Kailasagiri, Vishakhapatanam, Andhra Pradesh-500043.

R-8: Puchapalli Mandan Mohan@Madan Mohan Reddy (Land Owners/ Guarantor/ S/o. Raghurami Reddy, R/o 279/A, Flat NO.304, Depositor) PSR Complex, Street-12, Near HMT Hills, Addagutta Society, Tirumalagir, Kukatpalli, Hyderabad, Hyderabad-500072.

R-12: Varada Rama RaoS/o V.Sri Rangam Naidu,R/o Flat No.17, Lotus Block, Telecom Nagar, Doddi Ranga Reddy, Telangana State

1.WHEREAS the Applicant Preferref the above numbered S.A. U/S 17 (1) of the SECURITIZATION ACT 2002 against respondents 5,6,8,12 for filing vakalat, counter and reply You are hereby summoned to appear before this Tribunal at 10.30am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 29-12-2023 to answer the application.

2. If you intend to file any documents, you may file the same with a list along with the reply.

3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader /Advocate duly instructed.

4. Take notice that, in default of your appearance on the day mentioned herein before the proceeding will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this 25th day of September, 2023.

(Signature of the Officer , Authorized to issue summons)
(REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM)

C.D.BAGHAVAN, Advocate for Applicant,
Donkaroad,Guntur ,Cell: 99661 58338

విశాఖలో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలోని పలు పేరు మోసిన హెూటల్లో ఆహార పదార్థాల్లో నాణ్యత లేకుండా, నిల్వ ఉన్న పదార్థాలను కస్టమర్లకు వడ్డిస్తున్నారని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ స్వరూప రాణి అన్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో వందల కొద్ది హెూటళ్ళు, రెస్టారెంట్లు ఉన్నాయని అందులో ముఖ్యంగా పేరు మోసిన కొన్ని హెూటల్లో రెస్టారెంట్లలో అమ్మకాలు జరుపుతున్న బిర్యానీలు, వివిధ రకాల నాన్ వెజిటేరియన్ పదార్థాలు నాణ్యత లేకుండా ఉంటున్నాయని, రెండు మూడు రోజులు నిల్వ ఉంచిన పదార్థాలను వేడి చేసి వడ్డించేస్తూ యజమానులు సొమ్ములు చేసుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్వరూప రాణి తన బృందంతో కలిసి నగర నడిబొడ్డున జగదాంబ సెంటర్లో గల హేలాపురిపై దాడి చేశారు. కిచెన్లో రెండు రోజుల క్రితం వండి ఉంచిన పలు పదార్థాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బంది ఆ నిల్వ ఉంచిన పదార్థాలను వేడి చేసి కస్టమర్లకు వడ్డిస్తున్న విధానాన్ని గమనించారు. అదేవిధంగా మధురవాడలో గల జి షాన్ రెస్టారెంట్లో కూడా ఇదేవిధంగా అమ్మకాలు జరుపుతుం డడాన్ని దాడులు చేసి ఆమె నిలిపివేశారు. ఈ రెండు హెూటల్లో యజమానులపై కేసులు నమోదు చేసి స్వరూప రాణి దర్యాప్తు చేస్తున్నారు. ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. ఇదేవిధంగా నగరంలోని పలు పేరు మోసిన హెూటల్లు, రెస్టారెంట్లు నిల్వపదార్థాలను అమ్మకాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిపై కూడా దాడులు జరిపి తగు చర్యలు చేపడ తామని స్వరూపా రాణి స్పష్టం చేశారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో బాల్య వివాహాలు నిర్మూలిద్దామని వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా అధికార యంత్రాంగం రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ అధ్యక్షతన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, రెవెన్యూ, పోలీసు, విద్యా శాఖ, వార్డు సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులతో సమీక్ష సమావేశం జరిగింది. ముందుగా బాల్య వివాహాలు నిలుపుదలలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు పాత్రపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని జిల్లాలో బాల్య వివాహాలు నిర్మూలనకు విశేష ప్రణాళికలతో అడుగులు వేస్తోందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జి.ఓ.నెంబర్ 31,39 లను అనుసరించి రాష్ట్రంలోని అన్ని సచివాలయల మహిళా సంరక్షణ కార్యదర్శులకు శక్తివంతమైన అస్త్రాలను అందించిందని అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.వెంకటేశ్వరి మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ హెల్పర్ మొదలుకొని జిల్లాలోని మరిన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది, అధికారులను మమేకపరుస్తూ ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా అన్ని సచివాలయాల సిబ్బందికి అవగాహనా కార్యక్ర మాలు చేపట్టి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షురాలు ఎం.ఆర్.ఎల్.రాధ, జిల్లా బాల్య సంరక్షణాధికారి బి.హెచ్.లక్ష్మి, ఆర్డీవో కార్యాలయ ఏ.ఓ.మనోరంజని, డి.ఎల్.డి.ఓ కో ఆర్డినేటర్ ఎం.ప్రసాద్, వివిధ మండలాల విద్యా శాఖా ధికారులు సువర్ణ, పైడపు నాయుడు, శ్రీనివాసరావు, దిశా పోలీసు అధికారి కాంతారావు, సి.డి.పి.ఓ శ్రీలత, పి.ఒ.ఐ.సి.ఎం.రమేష్, పి.ఓ.ఎస్. ఐ.సి.బి.మమత, సోషల్ వర్కర్ ఆనంద్, చైల్డ్ లైన్ ప్రతినిధులు ప్రశాంత్, అంబేద్కర్ తదితరులున్నారు.

ఆలిండియా అంతర్ విశ్వ విద్యాలయాల యోగా పోటీలకు డైట్ విద్యార్థిని

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయాల యోగా పోటీలకు డైట్ విద్యార్థిని అర్హత సాధించినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.సి హెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 26, 27 తేదీలలో జె.యెన్.టి.యు. జి.వి లో జరిగిన అంతర కళాశాలల యో గా పోటీలలో బీటెక్ మొదటి సంవత్సరము చదువుతున్న సి. ఎస్. ఎమ్. విద్యార్థిని ఎం.శ్రీ వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. డిసెంబర్ 1 నుండి 4 వరకు చెన్నై అన్నా యూనివర్సిటీలో జరిగే అంతర్ విశ్వ విద్యా లయాల యోగా పోటీలాలలో శ్రీ వైష్ణవి పాల్గొంటారని తెలిపారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. వైకుంఠరావు , డీన్ అకాడెమిక్స్ . డాక్టర్ . కే పార్వతి , డీన్ అకాడెమిక్స్ కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్ కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది హర్షం తెలియజేసారు.

సీఐని బైక్‌తో ఢీకొట్టిన యువకుడు

విశాలాంధ్ర - రావికమతం: కొత్తకోటలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తకోట సర్కిల్ సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్‌కు స్వల్ప గాయలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు సిఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ స్థానిక మిలట్రీ నగర్ సమీపంలో నివాసం ఉంటున్నారు. ఇంటి నుంచి బైక్‌పై సర్కిల్ కార్యాలయానికి వెళ్తుండగా... అదే రహదారిలో గ్రామానికి చెందిన యువకుడు మరో బైక్‌పై వేగంగా వస్తూ సిఐ బైక్‌ను బలంగా ఢీకొనడంతో సిఐ అదుపు తప్పి బైక్‌తో సహా బోల్తా పడ్డారు. గాయపడ్డ సీఐని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

నిత్యాన్నదాన ప్రసాదంకు లక్ష విరాళం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి నిత్యాన్నదాన ప్రసాదంకు విశాఖపట్నం పురుషోత్తపురంనకు చెందిన మల్లడి సోమశేఖర్ రెడ్డి త్రివేణి దంపతులు ఒక లక్ష 116 రూపాయలు నగదు రూపంలో డొనేషన్ కౌంటర్ నందు పర్యవేక్షణ అధికారి కనకరాజుకు అందించారు. వీరికి దాతల మర్యాదల ప్రకారం స్వామివారి అతిశీఘ్ర దర్శనం చేయించి, అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆలయ పర్యవేక్షణ అధికారి వెంకటరమణ అందజేశారు. డిపాజిట్ చేసిన మొత్తం నుంచి వచ్చిన వడ్డీతో భక్తులు కోరినరోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుందని కార్యనిర్వ హణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పెర్కోన్నారు.

కుషాక్ స్లావియా మోడల్స్ ఎడిషన్‌లను విడుదల చేసిన స్కోడా ఆటో

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రీమియం సెగ్మెంట్ మోడల్స్‌లో స్కోడా కార్లకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీటిల్లో ఉన్న ఫీచర్స్ ఇతర కార్లతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంటాయి. ఇప్పుడు మరోసారి కుషాక్ స్లావియాలో సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్లను పరిచయం చేసిన వెంటనే, స్కోడా ఆటో ఇండియా ఈ రెండు కార్ల యొక్క కొత్త, ప్రత్యేకమైన వెర్షన్‌ను ప్రకటించింది. ఈ రెండు కార్లు పరిమిత మొత్తంలో ఉత్పత్తి చేస్తారు. అంతేకాకుండా 1.5 టి ఎస్ ఐ ఇంజిన్‌తో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సాల్క్ అన్నారు.

నిరుద్యోగ యువతకు చట్టసభల్లో స్థానం ఇవ్వండి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఆంధ్ర ప్రదేశ్ నుండి బర్రెల అక్కకు నిరుద్యోగులు తరపున సంపూర్ణ మద్దతు ఇస్తామని ఏపీ నిరుద్యోగ జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజక వర్గం నుండి నిరుద్యోగ యువతీ బర్రెలక్క దళిత మహిళ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం అన్ని రాజకీయ పార్టీల అభివృద్ధిని ప్రశ్నించినట్లేనన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో నిరుద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పెంచి నోటిఫికేషన్లు భారీ ఎత్తున విడుదల చేసి యువతకు అండగా నిలవాలని కోరారు. నడుపల్లి సతీష్, సనపల తిరుపతిరావు, కే నాయుడు, మల్లేష్, రాజు, శివ, వి సంతోష్ ,ఉమ్మడి మహేష్, బెహరా చంద్రశేఖర్, రఘునాథరావు, సిక్క శ్రీనివాసరావు, జానకిరామ్, లక్ష్మీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు రత్నగిరి నగర్ నందు194 లక్షలు జీవీఎంసీ నిధులుతో చేపట్టిన స్పోర్ట్స్ థీమ్ పార్క్ పనులను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిశీలించారు. జీవీఎంసీ ఈఈ డివిఆర్ మూర్తి, డిఈ విజయ్ కుమార్, ఏఈ దుర్గాప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ సాయికుమార్‌తో కలిసి పార్కు నిర్మాణ పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డిసెంబర్ లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు, అధికారులకు నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆకుల గుణాకర్, కంచిబోయిన సంతోష్, సుంకర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - రావికమతం: కొత్తకోట డా. అంబేద్కర్ కాలనీలో ధర్మ వరం జోష్ మిషన్ క్లినిక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. డా. భవాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం లో సుమారు 110 మంది రోగులకు జ్వరం, జలుబు, దగ్గు, బిపి, షుగర్, కీళ్ళు, వళ్ళు నొప్పులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పూడి దేవ, అంబేద్కర్ సంఘం సభ్యులు మల్లేటి రాజు, బి.బుల్లి బాబు, పూడి అప్పారావు, జోష్ మిషన్ ఆసుపత్రి సిబ్బంది వాసవి వసంత తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటరుగా నమోదు కావాలి

విశాలాంధ్ర - రావికమతం: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అవ్వాలని తహశీల్దార్ ఎస్.మహేశ్వరరావు కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు విలువను తెలియజేసి నినాదాలు చేశారు. అనంతరం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు మించిన ఆయుధం లేదన్నారు. ప్రస్తుతం ఆన్లైన్లో ఓటర్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

దేవాలయాల్లో హుండీలు చోరీ

విశాలాంధ్ర -దేవరాపల్లి: మండలంలోని దేవాలయాల్లో వరుస దొంగతనాలతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల మారేపల్లి,నాగయ్యపేట,దేవరాపల్లి, సీతంపేట గ్రామాల ఆలయాల్లోని హుండీల దొంగతనాలు జరిగాయి. మరల సోమవారం రాత్రి మండలంలోని



రైవాడ పంచాయతీ శివారు కోల్లివానిపాలెం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ దొంగిలించారు. పోలీసులు ఇప్పటికైనా ఈ దొంగలను అరికట్టకుంటే భవిష్యత్తులో ఏ పరిణామాలు చోటు చేసుకుంటాయో అని మండలంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి



విశాలాంధ్ర - చింతూరు: మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చింతూరు సిఐ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు చింతూరు అడిషనల్ ఎస్‌పి కే మహేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం చింతూరు సిఐ,ఎ స్సై శ్రీనివాస్, యస్ఈబి ఎస్ఐ వంశీ కృష్ణ వారి సిబ్బంది కలిసి చింతూరులోని జూనియర్ కాలేజ్‌లో విద్యార్థులకు గంజాయి, మాదకద్రవ్యలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర - ఆనందపురం: ఓటర్ జాబితాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ రామారావు, ప్రచార వాహనం ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గంలో వీఎం పాలెం నుండి తగరపువలస వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్నే ఎందుకు కావాలి

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని కొట్నాపల్లిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి, పల్లెకు పోదం కార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ రేగం మత్య లింగం పాల్గొన్నారు. ముందుగా సచివాలయం కేంద్రంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు పుష్పలత, జేసీయస్ మండల ఇన్‌చార్జి కే.రామకృష్ణా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండలరావు, పార్టీ గౌరవ అధ్యక్షుడు గండేరు చినసత్యం, స్థానిక సర్పంచ్ కాకరి బొంజుబాబు పాల్గొన్నారు.

పూడిమడక తీరంలో రాజేష్ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - పరవాడ: తంతడి బీచ్ వద్ద ఆదివారం గల్లంతైన జంగాల రాజేష్ (14) విగతజీవిగా మారి పూడిమడక తీరంలో కన్పించాడు. రెండ్రోజులుగా తంతడి, పూడిమడక తీరాల్లో గజ ఈతగాళ్ల సహాయంతో పరవాడ, అచ్యుతాపురం పోలీసులు గాలించారు. అయితే గల్లంతైన రెండ్రోజుల తర్వాత అదే సమయంలో పూడిమడక తీరంలో మంగళ వారం శవం కన్పించింది. పరవాడ బిసి కాలనీకి చెందిన జంగాల రాజేష్ (14) స్నేహితులతో సముద్ర స్నానా నికి దిగి రాకాసి అలలకు చిక్కుకుని గల్లంత య్యాడు. అతని ఆచూకీ కోసం సోమ, మంగళ వారాల్లో తీరం వెంబడి తీవ్రంగా గాలింపు చర్యలు జరిపారు. వలలను వేసి గాలించారు. అయినా ఆచూకీ లభ్యం కాలేదు. అయితే మంగళవారం మధ్యాహ్నం పూడిమడక తీరానికి మృతదేహం చేరింది. రాజేష్ పరవాడ జిల్లాపరిషత్ హైస్కూల్లో 9వ తరగతి చదువుచున్నాడు. తండ్రి సత్యనారా యణ, తల్లి సంతోషిలు కార్మికులుగా పనిచేస్తూ ఇతన్ని చదివిస్తున్నారు. చేతికి అందొస్తాడని భావించిన కొడుకు ఇలా సముద్రంలో గల్లంతై శవంగా తేలడం తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చింది. కాగా పరవాడ పోలీసుస్టేషన్లో రాజేష్ బంధువులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం కోసం రాజేష్ మృతదేహాన్ని అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పాఠశాలల విద్యార్థుల భద్రతపై దృష్టి సారించండి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పాఠశాలలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థుల భద్రత మీద దృష్టి సారించాలని ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రాజ్యాధికార సాధన వేదిక రాష్ట్ర కన్వీనర్ సూది కొండ మాణిక్యా లరావు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక అనకాపల్లి పార్లమెంటు కన్వీనర్ ఉడింగల నాగేంద్ర కుమార్, ఏపీ దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా నేత కొల్లి సత్యారావులతో కలిసి అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి చిట్టిబాబును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం విశాఖ నగరంలో జరిగిన ప్రమాదంలో స్కూలుకెళ్లే పిల్లలు ప్రమాదం నుండి తృటిలో తప్పించుకోవడం జరిగిందని అన్నారు. ఈ సంఘటనలో స్థానికుల దృష్టిలో ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించడం అత్యంత దారుణమని అన్నారు. అనుభవం అర్హత కలిగిన వ్యక్తులకు మాత్రమే స్కూలు పిల్లలను తరలించే వాహనాలకు డ్రైవర్లుగా నియమించాలని ఆ విధంగా ఆయా స్కూల్స్ యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని పిల్లలను తరలించే వాహనాల పరిస్థితి అదే విధంగా డ్రైవర్ల పరిస్థితిని అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు.

చోడవరం రెస్టారెంట్‌లలో బొద్దింకల బిర్యాని

విశాలాంధ్ర - చోడవరం: బిర్యానిలో బొద్దింకలో, బొద్దింకలతోటే స్పెషల్ గా బిర్యాని తయారు చేస్తున్నారో తెలీదు కానీ, అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంతో బాటు చుట్టుపక్కల పుట్టగొడు గుల్లా పుట్టుకొస్తున్న ధాబాలు, రెస్టారెంట్‌లు, స్వీట్ స్టాల్స్‌తో తీవ్ర అనారోగ్య పరిస్థితులు కొని తెచ్చుకుంటున్నామని వినియోగదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నిల్వ, కల్తీ నూనె, ఇతర ఆహార పదార్థాలు, మసాలా, కారం సామాన్లుతో బాటు కెమికల్స్ కలపడంతో ఆరోగ్యానికి హానికరం కలుగుతుందని, హాస్పిటల్‌కే జీవితం పరిమిత మవు తుంది అని వైద్యులు పలుమార్లు హెచ్చరిస్తున్నారు. వాటికి తోడు రోజుల తరబడి ఫ్రీజర్‌లో వుంచిన కుళ్ళిన, నిల్వ మాంసం ఆహార పదార్థాలు తినేటప్పుడు రుచికరంగా వున్నప్పటికీ, ప్రజా ఆరోగ్యంపై తీవ్ర విష ప్రభావం చూపుతున్నాయని వినియోగ దారులు, సీనియర్ సిటిజన్లు పదే పదే చెబుతున్నారు. దాభాలు, రెస్టారెంట్‌లపై ఫుడ్ ఇన్స్పెక్టర్‌లచే ఎటువంటి ఆహార తనిఖీలు లేకపోవడంతో వారిపై నియంత్రణ లేదని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

మామూళ్ళ మత్తులో ఇవన్నీ మామూలే అంటూ ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు, ప్రజా, మహిళా సంఘాలు వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్ రెస్టారెంట్‌లు, స్వీట్ దుకాణాలపై నియమిత కాలంలో ఆహార తనిఖీలు చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని పలువురు వినియోగదారులు, ప్రజా మహిళా సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు.

వర్తకులందరి ఆమోదం అభినందనీయం

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ సింగగిరి కొండపై నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎట్టకేలకు ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాస్ చొరవతో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. సుమారు 54 కోట్ల రూపాయలతో ప్రసాద్ స్కీంలో భాగంగా సింహగిరి కొండపై పలు అభివృద్ధి పనులకు అధికారులు ప్రణాళిక చేశారు. అందులో భాగంగా సుమారు 5 కోట్ల రూపాయలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. దేవస్థానం, టూరిజం అధికారులు రూపొందించిన ప్లాను వ్యాపారులకు అనుగుణంగా లేకపోవడంతో గత రెండు నెలలుగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వాయిదా పడుతూ వస్తున్నాయి. ఎట్టకేలకు దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి ఆదేశాలతో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రాజు పలుమార్లు వర్తకులతో చర్చలు జరిపారు. చర్చల్లో భాగంగా వర్తకుల కోరిన విధంగా ప్లాన్‌ను మార్పు చేయడంతో మంగళవారం అవంతి శ్రీనివాసరావు దేవస్థానం అధికారులతో వర్తకులకు నిర్వహించిన సమా వేశంలో ఆయన సమక్షంలో దేవస్థానం ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ మార్పు చేసిన ప్లాన్‌తో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి వర్తకులందరూ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కొండపై గ్రామాన్ని ఖాళీ చేసి వర్తకులు దేవస్థానం అభివృద్ధికి సహకరించారని ఎమ్మెల్యే కొనియాడారు. డిసెంబర్ 10 కల్లా విడతల వారీగా దుకాణాలు ఖాళీ చేసి అధికారు లకు సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్తకులను కోరారు. వర్తకులకు అనుగుణంగా ప్లాన్ను మార్పించి అన్ని విధాల సహకరిస్తున్న ఈవో శ్రీనివాసమూర్తికి వర్తక సంఘం అధ్యక్షులు ముగ్గు కిరణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏఈఓ పాలూరి నర్సింగరావు, టూరిజం ఈఈ రమణ, అడవివరం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కర్రీ అప్పలస్వామి, 98 వ వార్డు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఎర్రవరం బాబు, వర్తక సంఘం వైస్ ప్రెసిడెంట్ సానుబోయిన పైడిరాజు, కోశాధికారి దొంతల శంకర్ వర్తకులు వరదా నరసింహమూర్తి, కస్తూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల పీఎస్‌ను మ్యూజియంగా అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - రంపచోడవరం: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్రలో ఒకే ఒక్క సాక్షీభూతంగా ఉన్న ఆనాడు అల్లూరి దాడి చేసిన అడ్డతీగల పోలీస్ స్టేషన్‌ను మ్యూజి యంగా అభివృద్ధి చేస్తామని రంపచోడవరం డివి జన్ ఏఎస్పీ జగదీష్ హడహళ్లీ అన్నారు. పోలీసు సిబ్బంది మోటార్ సైకిళ్ళు పెట్టుకునే విధంగా వాడుతున్నారని, అందువల్ల గచ్చులు, గోడలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుకుంటున్నదని, పోలీస్ స్టేషన్లో ఉన్న భూగర్భ ఆయుధ భాండాగారం ఇనుప తలుపులను సరిజేసి రంగులు వేయించాల న్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శి వాడపల్లి శేషాచార్యులు, కార్యవర్గ సభ్యులు దంగేటి సత్తిబాబు, లంక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పిజిఐ నుంచి ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అధునాతన ప్లాటినం లవ్ బ్యాండ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు 'పీజీఐ' ప్రతినిధి తెలిపారు. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్లో వేసిన ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రేమకు చిహ్నంగా నిలుస్తాయన్నారు. ప్లాటినం లవ్ బ్యాండ్ల తాజా సేకరణ ఎంచుకోవడం ఉత్తమ ఎంపిక అవుతుందన్నారు. ఈ లవ్ బ్యాండ్లు సమకాలీన డిజైన్‌తో గ్రీకు మూలాంశాలను మిళితం చేశాయన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలం జి.కోడూరు గ్రామంలో జన జాతీయ గౌరవ దేవస్ 2023 వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి డ్రోన్ల ద్వారా క్రిమి సంహారక మందులు పంటలను నాశనం చేసే క్రిమికీటకాలపై వెదజల్లడాన్ని చూపించారు.

బూరుగుపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలం బూరుగుపాలెం గ్రామంలో మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలు మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రుత్తల సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

ఇంటర్ విలేజ్ క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర - మల్కాపురం: కోరమండల్ పరిశ్రమ ఆవరణ మైదానంలో పరిశ్రమ సౌజన్యంతో ఇంటర్ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ సుమారుగా 18 టీంలు, 196 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు. చివరకు ఫైనల్స్‌కి పిలకవానిపాలెం, ఎదురువానిపాలెం వచ్చాయి. ఫైనల్ మ్యాచ్ నందు పిలకవానిపాలెం టీం పైన ఎదురువానిపాలెం టీం విజేతగా నిలిచింది. విజేతలకు సంస్థ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ హెచ్ఆర్, జిఎస్‌వి రాజు చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, పిల్లా నారాయణ పాత్రుడు, వెంకటరమణ, ధర్మాల వేణు గోపాల రెడ్డి పాల్గొన్నారు.

వైద్యాధికారులు బాధ్యతల స్వీకరణ



విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని ఉప్ప పీహెచ్‌సీలో నూతనంగా ఇద్దరు వైద్యాధికారులు స్వర్ణలత, రేఖ కొత్తగా విధుల్లో మంగళవారం చేరారు. ఇక్కడ పని చేస్తున్న ఇద్దరు వైద్యాధికారులు బదిలీపై వెళ్లడంతో వారి స్థానంలో వీరిద్దరూ బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్య తలు చేపట్టిన వైద్యాధికారులకు పిహెచ్‌సీ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఓ సన్యాసిరావు, హెచ్‌వి సింహాచలం, విడిసి, హెల్త్ అసిస్టెన్స్ మహేష్ పాత్రుడు, మురళి తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో మెగా నృత్య మేళా

విశాలాంధ్ర - మల్కాపురం: సాంస్కృతిక అంశాలైన సంగీతం, నాట్యం, గానం, చిత్రలేఖనం మొదలైన అంశాల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వం వికసిస్తుందని సెయింట్ ఆన్స్ నార్తరన్ ప్రొవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ సాండ్రీనా అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన మెగా నృత్య మేళాలో ఆమె మాట్లాడారు. సాంస్కృతిక అంశాలలో కూడా ప్రతిభ కనబరచాలని అన్నారు. నాట్యంలో శిక్షణ పొందడం ద్వారా ఒత్తిడిని నివారించవచ్చని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఆర్.ఎస్. స్వేచ్ఛ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ కె.స్వాతి, ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ జి. సన్యాసమ్మ, జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.కొండమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, సుపీరియల్ సిస్టర్ జయశీల, సిస్టర్ జానీస్, శ్రీదేవి, డాక్టర్ హృదయ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రేమానంద్

విశాలాంధ్ర - ఆనందపురం: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరమ్ విజయవాడలో విశాఖ ఉమ్మడి జిల్లా ఉత్తమ సోషల్ ఉపాధ్యాయునిగా ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు కె.ప్రేమానంద్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ప్రేమానంద్‌ను ఘనంగా సత్కరించారు.

క్రియ పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థులు ప్రతిభ



విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈనెల 25, 26 తేదీల్లో కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలల పండుగ (క్రియ) పోటీల నందు శ్రీప్రకాష్ విద్యార్థులు 96మంది అత్యుత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు గెలుచుకున్నారు. సంగీతం, లఘు నాటికలు, జానపద నృత్యాలు, బృందగాన పోటీలు తదితర పోటీల్లో బహుమతులు సాధించారు. బహుమతులు సాధించిన విద్యా ర్థినీ, విద్యార్థులను విద్యాసంస్థల అధినేతలు సీహెచ్‌వికె నరసిం హారావు, సీహెచ్ విజయ్‌ప్రకాష్ అభినందించారు.

వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ మధు చందనకు సత్కారం

విశాలాంధ్ర - చింతూరు: వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ మధుచందనను చింతూరు ఐటీడీఏ పీఓ కావూరు చైతన్య మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో సత్కరించారు. కర్నూలు జిల్లాలో నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్‌లో వెయిట్ లిఫ్టింగ్ పోటీలో 81 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ పోటీకి సంబంధించి ఎటువంటి ముందస్తు సమాచారం లేనందున విద్యార్థిని, తన గురువు గంగాధర్ ఎన్నో అడ్డంకులను ఎదుర్కొన్నారన్నారు. మధుచందన, గురువు గంగాధర్‌ను ఈ సందర్భంగా పిఓ సత్కరించారు.

సివిల్స్, గ్రూపు శిక్షణ ఫలితాలు వెల్లడి

ఉచిత సివిల్స్, గ్రూప్-1 గ్రూప్-2 శిక్షణ కొరకు ఈనెల 26న నిర్వ హించిన మొదటి దశ స్క్రీనింగ్ పరీక్ష ఫలితాలను పీవో విడుదల చేశారు. ఈ పరీక్షకు చింతూరు డివిజన్ నుండి 153 మంది పేర్లు నమోదు చేసుకు న్నారని, 145 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.

శ్మశాన వాటిక విషయంలో వివాదం

కొద్దిసేపు నిలిచిన అంత్యక్రియలు

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని గుర్రాజుపేట గ్రామంలో దళితుల శ్మశాన వాటిక విషయంలో వివాదం చెలరేగింది. వివరాల్లోకి వెళ్తే గుడివాడ రెవిన్యూ పరిధి 98 సర్వే నెంబరు గుర్రాజుపేట గ్రామానికి అనుకొని ఉన్న శ్మశాన వాటిక ఆక్రమణకు గురవుతుందని గత కొద్ది రోజులుగా అధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే సోమవారం రాత్రి గ్రామంలోని కొమ్ము దేవుళ్ళు అనే వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం కొందరు దళితులు స్మశాన వాటికకు వచ్చి ఆక్రమణకు గురైన స్థలం వద్ద మృతదేహానికి అంత్యక్రియలు చేసేందుకు గొయ్యి తీశారు. అదే సమయంలో స్మశాన వాటిక వద్ద ఉన్న రైతులు అభ్యంతరం తెలపడంతో కొద్దిసేపు రగడ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీస్, రెవెన్యూ అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలం వద్దకు చేరుకున్నారు. మేము మృతదేహం తీసుకొని వస్తే అంత్యక్రియలు జరగకుండా అడ్డుకుంటున్నారని దళితులు వాపోయారు. నక్కపల్లి సిఐ జి. అప్పన్న ఎస్ఐ పొన్నాడ ప్రసాదరావు ఇరు వర్గాల వారిని వారించి ఈ సమస్యకి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కానీ ముందుగా ఆక్రమణ తొలగించాలని స్మశాన వాటికి పూర్తిస్థాయి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. తహసిల్దార్ విజయకుమార్ మండల సర్వేయర్ త్రిమూర్తి పిలిచి తక్షణము సరిహద్దులను గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ స్థలంలో వేసిన పాకను రెవెన్యూ సిబ్బంది తొలగించడం జరిగింది. దీంతో ఇరువర్గాలు శాంతించడంతో మృతదేహంకు స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. స్మశాన వాటిక ఇంకా స్థలం కావాలంటే గ్రామ సభ నిర్వహించి ఉన్నత అధికారులకు పంపించాలని రెవెన్యూ అధికారులు వివరించారు. ఈ విషయం తెలుసుకున్న దళిత హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు జీవీ ప్రభాకర్ గ్రామానికి చేరుకొని రెవెన్యూ పోలీస్ అధికారులతో మాట్లాడారు. స్మశాన వాటిక సమస్యను త్వరగా పరిష్కరించి స్థలమును పూర్తి స్థాయిలో కేటాయించాలని కోరారు. అలాగే గ్రామంలోని ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రతిష్ఠ చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. అలాగే మండలంలోని పలు దళిత సంఘాల నాయకులు సంఘటన స్థలం చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట సిఐ అప్పలరాజు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణయుగం మళ్లీ కావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాల్సిందే

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్రం స్వర్ణయుగంలో ఉందని, మళ్లీ రాష్ట్ర ప్రజలంతా స్వర్ణయుగంలో ఉండాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావడంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. పాయకరావుపేట -1 సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం జగన్ కృషి చేశారన్నారు. రూ.2.40లక్షల కోట్లు మహిళల ఖాతాల్లో పథకాల లబ్ధి చేకూర్చారని తెలిపారు. విద్య, వైద్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. వచ్చే జనవరి నుండి పింఛను రూ.3వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. పాయకరావుపేటలో గడప గడపకు తిరిగి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకుంటానని తెలిపారు. ఇళ్ల స్థలాలు, ఇల్లు లేనివారికి పథకం మంజూరు చేస్తానని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, గారా ప్రసాద్, జగతా శ్రీను, సర్పంచ్‌లు కోడా కోటేశ్వరరావు, పన్నీరు బాబ్జి, సఖిలేటి రాము, ఎంపిటిసిలు కొంతం నరేష్ (దివాణం), నాయకులు పల్యాల లచ్చుబాబు, గెడ్డమూరి శ్రీనివాసరావు, దేవవరపు రాజేష్‌ఖన్నా, శ్రీదేవి, దేవవరపు వెంకటేశ్వరరావు, రామాల శ్రీను, పక్కుర్తి లోవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోవాడ షుగర్స్ కార్మికులకు
బకాయిలు చెల్లించరా...?

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం సహకార చక్కెర కర్మాగారం (గోవాడ)లో పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లిస్తామంటూ ఈ నెల 17న ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ ప్రభుత్వ జి.ఓ.ఆర్టీ నెం.189/16.11.2023 ఏమైందని, చెరకు రైతులు, కార్మికుల బకాయిలు తక్షణమే చెల్లించాల్సిందిగా ఏ.పి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫ్యాక్టరీ గేటు వద్ద మంగళవారం చెరకు సభ్య రైతులుతో కలిసి ఆ మీడియాతో మాట్లాడారు. కార్మికులకు చెల్లిం చాల్సిన బకాయిలు రూ.12 కోట్లు చెల్లించేందుకు ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాలు నాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీలు గత నెలలో జరిపిన ఫ్యాక్టరీ మహాజన సభలో పోటీలు పడి మరీ వాగ్దానాలు చేసేసారని, ఇది జరిగి నెల రోజులు దాటుతున్నప్పటికి నేతలు ముఖం చాటేస్తుండటంతో చెరకు రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఆందోళనలో పడ్డారన్నారు. "అంతన్నాడు.., ఇంతన్నాడు.., నమ్మించి నట్టేట్లో ముంచేసాడో .. అంటూ జిల్లా వై.సి.పి. నేతల తీరు" ను రైతాంగం దుయ్యబడుతున్నారు. తక్షణమే గోవాడ సుగర్స్‌లో కార్మిక, కర్షకులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

చోడవరంలో "బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ"

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆధ్వర్యంలో మంగళవారం "బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ" కార్య క్రమాన్ని టి.డి.పి. కార్యాలయంలో నిర్వహించారు. దూసుకు పోతున్న తెలుగుదేశం పట్ల, ఓటమి భయంతో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ విషవు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ దూసుకుపోతున్న టీడీపీ జాతీయ నాయకుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి పెట్టిన మేనిఫెస్టోలకు విశేష స్పందన లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులు వియ్యపు సత్యనారాయణమూర్తి యాదవ్, టిడిపి ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు సంపూర్ణ మద్దతివ్వాలి

విశాలాంధ్ర - రాంబిల్లి: దేశంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో 175 సీట్లలో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాంబిల్లి మండలం గోకివాడ గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన ఆంధ్రాకు జగనే ఎందుకు అవసరం కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యువి. రమణమూర్తి రాజు అన్నారు. సచివాలయ పరిధిలో ప్రత్యక్ష, పరోక్ష లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందిన మొత్తాన్ని ప్రదర్శించే సంక్షేమ బోర్డును మాజీ డిసిసీబీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ, జెడ్పీటీసి దూళి నాగరాజు, ఎంపీపీ జి.శిరీషా శ్రీనుబాబు, మండల వైసీపీ కన్వీనర్ పిన్నమరాజు కిషోర్ బాబులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.ఎస్ కొండలరావు, సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ రేబాక రాము,సచివాలయ సిబ్బంది, గృహ సారదులు, వాలంటీర్లు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - సాగర్‌నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల మెయిన్ గేటు వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సోమవారం జరిగిన ఎలుగుబంటి దాడిలో మరణించిన నగేష్ కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కార్మికులు ఔట్సోర్సింగ్ సిబ్బంది, సిఐటియు కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాలలో గత రెండు సంవత్సరాల నుంచి 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అత్యంత నైపుణ్యం కలిగిన ఈ కార్మికులకు స్కిల్డ్ జీతాలు ఇవ్వకుండా అన్ స్కిల్డ్ వేతనం నెలకు14వేలుచెల్లిస్తున్నారని అన్నారు. అయితే ఇదే పనికి నెలకు 18000 తిరుపతిలో జూలో చెల్లిస్తున్నారని అన్నారు. తిరుపతి జూలో ఏ వేతనం చెల్లిస్తున్నారు అదే పద్ధతి ద్వారా ఇక్కడ కూడా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రెటరీ జగ్గు నాయుడు, 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ గంగారం, సిఐటీయు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బి శంకర్రావు, సిఐటీయు జిల్లా నాయకులు లక్ష్మి మూర్తి, కార్మికులు రాజు, నరేష్, నరసింగరావు, దిలీప్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

వచ్చిన అవకాశాన్ని
సద్వినియోగం చేసుకుందాం

విశాలాంధ్ర - చింతపల్లి: వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయాలలో రాణిద్దామని కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు, పాడేరు నియోజక వర్గం ఇన్చార్జ్ వంతల సుబ్బారావు అన్నారు. మండలంలోని గొందిపాకల పంచాయతీ మారుమూల గ్రామమైన తోటమామిడిలో ఆ గ్రామానికి చెందిన పాంగి సురేష్ తాడిపాలెం గ్రామస్తుడు తాంబెలి లింగన్న రావుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుబ్బారావు ఆ పార్టీ మండల అధ్యక్షుడు లకె వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ నిరుపేద ఆదివాసి గిరిజన తెగకు చెందిన తనను గుర్తించి పాడేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కెట్టు కేటాయించడం సంతోషకరమన్నారు. గతంలో ఎన్నో సామాజిక వర్గాలను గెలిపించిన మనం మన సామాజిక వర్గం నుండి జాతీయ పార్టీ బలపరిచిన వంతల సుబ్బారావు అను నన్ను పాడేరు నియోజకవర్గ ప్రజలంతా కుల మతాలకతీతంగా సహకరించి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో ఆ పార్టీ ఆదివాసి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతల గోపీ నాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు), బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సాగిన కృష్ణ పడాల్, జీ కే వీధి మండల అధ్యక్షుడు కిలో చిరంజీవి, యస్ టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రా సూరిబాబు, సమిరెడ్డి బాలకృష్ణ, కృష్ణారావు, మొట్టడం బాలరాజు, పెనుమాల కాంతమ్మ, మర్రి గురుమూర్తి, పాడేరు పట్టణ అధ్యక్షుడు కూడా బాలకృష్ణ, శ్రీనుబాబు, సింహాద్రి, మర్రి అప్పారావు, అగ్గి రాముడు పాల్గొన్నారు.

బీసీ కమిషన్‌ను కలిసిన ఎంపీ జీవీఎల్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ (ఎన్‌సిబిసి) చైర్మన్ హన్సరాజ్ అహిర్‌తో బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు సమావేశం అయ్యారు. తూర్పుకాపులు, కళింగ వైశ్యులు, శిష్టకరణాలు, సోండి కులాలకు కేంద్ర ఓబీసీ రిజర్వేషన్లకై కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. జీవీఎల్ కోరికపై బీసీ ఇతర కులాల సంక్షేమ చర్యలను సమీక్షించేందుకు త్వరలో విశాఖ రానున్నట్లు ఎన్‌సీబీసీ చైర్మన్ పేర్కొన్నారు. కేంద్ర ఒబిసి జాబితాలో ఏదైనా కులాన్ని చేర్చడానికి ఎన్‌సిబిసి సిఫార్సు తప్పనిసరి అయిన నేపథ్యంలో ఎన్‌సిబిసి చేసిన ఈ సిఫార్సు చాలా కీలకమైనది. ఎంపీ జీవీఎల్ నరసింహారావు చొరవతో సెప్టెంబర్ 13న న్యూఢిల్లీలో ఎన్‌సీబీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా హియరింగ్ నందు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, రాష్ట్ర అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యర్థి వర్గాల ఓట్లను వైసిపి తొలగించింది

విశాలాంధ్ర -విశాఖ కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ లో త్వరలో జరగబోయే ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడుతో పాటు తెలుగుదేశం- జనసేన పార్టీకి చెందిన అభ్యర్థులందరూ ఓటమిపాలవుతారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా ఓట్ల తొలగింపు కారణంగా తెలుగుదేశం - జనసేన పార్టీలు ఓటమి చెందుతాయన్నారు. ఇదే విషయమై కలెక్టరేట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల పరిశీలకుడు జె.శ్యామలరావుకు ఓట్ల తొలగింపు అక్రమాలను వివరించామన్నారు. అధికార వైసిపి వలంటీర్ల సహాయంతో తెలుగుదేశం పార్టీ అనుకూల వ్యక్తుల ఓట్లను తొలగించిందన్నారు. ఇదేవిధంగా తన ఓటును కూడా తొలగించారని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ పై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో గెలుపొందాలనే ఉద్దేశంతో 2022 డిసెంబర్ నుంచి 2023 జనవరి వరకు అక్రమంగా ఓట్ల తొలగింపు కోసం అనైతిక చర్యలకు పాల్పడ్డారని రామ్ ఆరోపించారు.

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కే.వీ .మురళీకృష్ణ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే సమసమాజ స్థాపనకు విశేష కృషి చేశారన్నారు. పూలే ప్రజలలో అనాదికాలంగా పాతుకుపోయిన వివక్షను నిర్మూలించుట కొరకు తన జీవితాన్నే త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, డిటిసి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పల నాయుడు, పైడవు నాయుడు, ఎస్సైలు ప్రసాద్, వెంకన్న, రఘువర్మ, నాగ కార్తీక్, యమున, శిరీష, సురేంద్రకుమార్ పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: జ్యోతిరావు పూలే 133 వర్ధంతి సందర్భంగా పాత వడ్లపూడి కాలనీ ప్రక్కనున్న అంబేద్కర్ పార్కులో దళిత మహిళల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. గాలి రమణమ్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి సదస్సును ప్రారంభించారు. మజ్జి పుష్పమ్మ అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ఇద్వా జిల్లా నాయకురాలు పద్మ మాట్లాడుతూ పూలే మహిళల హక్కుల కోసం, మహిళలల విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో గాజువాక మహిళా సంఘం నాయకులు కె.సంతోషమ్మ, గాజువాక మహిళా సంఘం నాయకులు ఎం . విజయకుమారి, బొచ్చా భూలక్ష్మి పాల్గొన్నారు.

పెందుర్తి: మహాత్మ జ్యోతిరావ్ పులే ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని వైసిపి నగర అధికార ప్రతినిధి, నాయుడుతోట హెల్పింగ్ హేండ్స్ వ్యవస్థాపకులు యతిరాజుల నాగేశ్వర్రావు అన్నారు. జీవిఎంసీ 94 వ వార్డు వైసిపి కార్యాలయంలో పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాగేశ్వర్రావు పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత వివక్ష లేని సమానత్వం స్వేచ్ఛ ఇనుమడింపజేయాలని వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కంచిపాటి జగదీశ్ కుమార్, రవితేజ, చరణ్, వంకర లక్ష్మి, చిట్టమ్మ, సాయమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని ములకనపల్లి సచివాలయం లో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి- మా నమ్మకం నువ్వే జగనన్న అనే డిస్ప్లే బోర్డును ప్రజాప్రతినిధులు ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇంఛార్జ్ బొడ్డు సత్యనారాయణలు మాట్లాడుతూ ఈ సచివాలయ పరిధిలోని ములకనపల్లి, కుందులరు పంచాయతీల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా, డీబీటీ ద్వారా సుమారు 16 కోట్ల రూపాయల పై చిలుకు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజన్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు, సొసైటీ చైర్మన్ ముత్యాల మురళి ,స్థానిక సర్పంచ్‌లు మారయ్య, బంధం జయ, ఎంపిటిసి సభ్యులు మీడియం రమాదేవి, చినమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, మామిడి రాజు, బంధం రాజు, నూనె శ్రీరాములు, నూనె నాగులు, తెల్లం తమ్మయ్య, కన్నయ్య, తెల్లం రాజు పాల్గొన్నారు.

క్లెయిమ్ సెటిల్‌మెంట్లలో అగ్రస్థానంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ఆర్థిక సంవత్సరం 2024 రెండవ త్రైమాసికంలో, ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థలలో క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ అగ్రస్థానంలో ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ 97.9 శాతం అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని కలిగి ఉంది. కస్టమర్‌లు వారి కుటుంబాలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో దాని నిబద్ధతను ఇది వెల్లడి చేస్తుంది.

గణాంకపరంగా, 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి 98.7 సరం నిజమైన డెత్ క్లెయిమ్‌ను సెటిల్ చేయడానికి సగటున 1.2 రోజులు పట్టింది. క్యూ 2 ఆర్థిక సంవత్సరం 2024లో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 98.14 శాతం గా వుంది.

కేంద్ర ప్రభుత్వ పథకాలను
సమర్థవంతంగా అమలు చేయండి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి గిరిజనాభివృద్ధికి కృషి చేయాలని అరకు ఎంపి, దిశ అధ్యక్షురాలు జి.మాధవి పేర్కొన్నారు. మంగళ వారం విశాఖపట్నం నుండి అల్లూరి సీతా రామరాజు జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశాన్ని వర్చువల్ విధానంలో నిర్వహించారు. అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఐసిడి ఎస్, అటవీ హక్కు పత్రాలు పంపిణీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, వ్యవసాయం, విద్యాశాఖ, పౌర సరఫరాలు, ఎపి ఇపిడిసిఎల్, గృహ నిర్మాణశాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో రహదారి నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. అటవీ హక్కు పత్రాలు పంపిణీపై ఆరా తీసారు.

జిల్లాలో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనులను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎంపీ లాడ్స్ పనులు నిర్వహణపై ఎంపీడీఓలకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఐటీడీఏ పీఓ అభిషేక్, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

యువగళానికి తరలిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: టిడిపి నేత నారా లోకే ష్ చేపట్టిన యువగళం పాదయా త్రకు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఇక్కడ నుండి అమలాపురం తరలివెళ్లారు. టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మల్లపురెడ్డి రమాకుమారి, యాళ్ల వరహాలబాబు, చిక్కాల శ్రీను, చింతలపు ప్రదీప్, కశింకోట సత్తిబాబు, కట్టా శ్రీను, చింతకాయల రాంబాబు, జూరెడ్డి ప్రసాద్, లెక్కల గోవిందు, చిరుకూరి పేర్రాజు, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, రాజాన ఆది, ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌మా చిక్కుళ్లకు
గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర - జీకేవీధి: రాజుమా చిక్కుళ్లకు జిసిసి, ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ గతంలో మొబైల్ శాండీలను ఏర్పాటు చేసి రాజుమా, ఇతర వ్యవసాయ వాణిజ్య పంటలు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసేవారన్నారు. మరలా జిసిసి, ప్రభుత్వం రాజుమా చిక్కుళ్లకు ముందుగానే గిట్టుబాటు ధర ప్రకటించి జిసిసి రాజుమా చిక్కుళ్ల కొనుగోలు చేయాలని ఆమె కోరారు.

అమెజాన్‌లో ఆమని యర్రం విజయ గాథ

విశాలాంధ్ర - విశాఖపట్నం: అమెజాన్‌లోని ప్రైసింగ్ టీమ్‌తో కలిసి పని చేస్తున్న ఆమని యర్రం ఆమె తన వృత్తి జీవిత ప్రయాణంలో ఉత్పత్తి ధర, వినియోగదారులకు ఆయా ఉత్పత్తుల అందుబాటును పర్యవేక్షిస్తున్నారు. ఆమని సాధారణ తెలంగాణా కుటుంబానికి చెందిన మహిళ కాగా, ప్రస్తుతం ఆమె తన జీవిత భాగ స్వామి, ఏడేళ్ల కుమారునితో కలిసి నివసిస్తున్నారు. ఎర్బ్ పక్షవా తంతో తన కుడి చేతిని ఉపయోగించలేక ప్రారంభ జీవితంలో సమ స్యను ఎదుర్కొంటూ వచ్చారు. అమెజాన్ ప్రతిభను, నైపుణ్యాలను గు ర్తించి ప్రొఫెషనల్‌గా సహకరించే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు.